తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
ఆదివారం, ఫిబ్రవరి 8, 2026 | సంపుటి-2 సంచిక-50 పేజీలు-16
The Largest Readers Local Digital Daily

## కాంగ్రెస్ మాటలన్నీ నీటి మూటలే



15

- కాంగ్రెస్ కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దు
- ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి

# ఆధిపత్యం కావాలా అభివృద్ధి కావాలా





- 200 ఉన్న ఇంటి పన్నును 1000 చేసి పేదోడి నడ్డి విరిచారు
- ఆసుపత్రి ఉంది కానీ డాక్టర్లు లేరు తూప్రాన్ రోగులను గాలికి వదిలేశారు
- నాడు నీళ్ల కోసం బిందెల యుద్ధం నేడు ఇంటింటికి నల్లా ఇచ్చిన కేసీఆర్
- పువ్వు గుర్తుకు ఓటేసినా మోరీలో పారేసినా ఒక్కటే
- రేవంత్ రెడ్డి బూతుల ముఖ్యమంత్రి అతను ఒక బూతు పిత
- తూప్రాన్ ప్రజలు ఆలోచించాలి మాజీ మంత్రి హరీష్ రావు


### పదేళ్లలో తూప్రాన్ రూపురేఖలు మార్చింది కేసీఆర్ నేడు గుంతల రోడ్లకు డాంబర్ వేసే దిక్కులేదు

తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్ చౌరస్తా నుండి తూప్రాన్ బస్టాండ్ వరకు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు భారీ రోడ్ షో పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ తూప్రాన్ అభివృద్ధిని గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు హరీష్ రావు కామెంట్స్ ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవి. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు. కానీ కేసీఆర్ గారు వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డల నీళ్ల కష్టాలు తీర్చారు.. తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది ఆర్ డి ఓ ఆఫీస్ తెచ్చింది ఫోర్ లైన్ రోడ్లు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా ... వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే తూప్రాన్ అభివృద్ధి బాధ్యత నాది ఏ పని ఉన్నా నేను చేసి పెడతా మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు.

-తూప్రాన్, సిరి న్యూస్

9





11

## అటవీ ప్రాంతంలో.. మేడాలమ్మ తల్లి ఆలయం

- ఆదివారం అమ్మవారి కళ్యాణోత్సవం, ఊరేగింపు
- అన్నదాన కార్యక్రమం


(గుమ్మడిదల, సిరి న్యూస్) ఆదివారం ఇక్కడ సందడే సందడి... దట్టమైన అటవీ ప్రాంతం.. కోయిల రాగాలు.. నెమలి పించం నృత్యాలు... అందరికీ అల్లాదమనిపించే పచ్చని చెట్లు విధంగా చుట్టుపక్కల జన సంచారం లేని అటవీ ప్రాంతంలో మేడాలమ్మ తల్లి కొలువుదీరింది. దీంతో ఇక్కడే అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టినారు.

## ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు

12




# ప్రజాసేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్న

## ఆకుల సంగీతఆంజనేయులు

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 7 ( సిరి న్యూస్):** ప్రజా సేవే లక్ష్యంగా మీ ముందుకు వస్తున్నానని మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ గా గెలిపిస్తే ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు పోతానని 12వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు అన్నారు. ఈ నెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికలలో తమ అమూల్యమైన ఓటు హక్కును కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి సంగీత కు ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో కోరుతున్నారు. వార్డుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే మరిన్ని నిధులు తెచ్చి వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని హామీ ఇచ్చారు. వార్డుల్లో ఉన్న సిసి రోడ్లు డ్రైనేజీలు వీరి దీపాలు విద్యుత్ స్తంభాల ఏర్పాటు పారిశుద్ధ్య నిర్వహణ మౌలిక సదుపాయాలు కల్పిన కోసం మహర్నిశలు కృషి చేస్తానని నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సేవలందిస్తానని సేవలు అందిస్తానని ఆమె తెలిపారు. 11న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.




### కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి : మాజీ సర్పంచ్ సురేందర్ రెడి

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తేనే మున్సిపాలిటీ అభివృద్ధి పథంలోకి దూసుకుపోతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, గుమ్మడిదల మాజీ సర్పంచ్ ఇందెల సురేందర్ రెడ్డి ఓటర్లను కోరారు. 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులుకు మద్దతుగా ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలన్నారు. మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే వార్డులలో ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రత్యేక నిధులు మంజూరు చేయించి వార్డులన్నిటిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు సమీస్తోందని ఆ అభివృద్ధి ఫలాలు అందాలంటే హస్తము గుర్తుకే ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు.













# 5వ వార్డులో ఇంటింటి ప్రచారంలో కారుదే జోరు



- బ్రహ్మరథం పడుతున్న కాలనీ ప్రజలు
- సుప్రభాతారావు కూతురు, విద్యావంతురాలు,
- బీఆర్ఎస్ అభ్యర్థి చౌదరి చరితకు రోజు రోజుకు వార్డులో పెరుగుతున్న ఆదరణ
- గెలుపు దిశగా అడుగులు పడుతున్న చౌదరి చరిత
- ఆకట్టుకుంటున్న ప్రసంగం

**రామాయంపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ 5 వ వార్డు కౌన్సిలర్ చౌదరి చరిత ప్రతి రోజు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు.మన కాలనీ లు అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీ ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. చౌదరి చరిత తండ్రి సుప్రభాత రావు లాగే ప్రజల్లోకి వెళ్లి. తాను గెలిచాక, చేసే అభివృద్ధి పనుల గురించి ఆమె ఓటర్లకు వివరిస్తుంది. చౌదరి చరిత ఇంటికి రాగానే మహిళలు ఆమె ను ప్రేమతో పలుకరీస్తున్నారు. ఆప్యాయంగా దగ్గర కు తీసుకొని ఆమె చెప్పి మాటలను ,విధానాలను వింటూ సానుకూలంగా స్పందిస్తున్నారు. రామాయంపేట పట్టణం అభివృద్ధి చెందిం దంటే కేవలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాత్రమే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశల వారిగా మాట తప్పకుండా పనులు చేస్తున్నదన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రస్తుతం గొప్పలకు పోతున్నారని, అభివృద్ధి చేసింది ఏమీ లేదన్నారు. 5 వ వార్డు లో ప్రచారం నిర్వహించారు .ప్రజల నుండి బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని ప్రజలు కారు గుర్తు కె ఓటు వేస్తాం అంటూ ముందుకొచ్చి ప్రచారంలో తిరుగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని చౌదరి చరిత తెలిపారు. ఆమెను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు .భారీ ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు రామాయంపేట మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చినటువంటి నిధులతో మాత్రమే పనులు జరిగాయని ఆమె అన్నారు ఆసుపత్రి ఇంటింటా తాగునీరు 2000 రూపాయల పింఛన్లు అందించిన ఘనత కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ గొప్పతనమే కనిపిస్తుందని తెలిపారు. తాను రాజకీయాలకు కొత్తగా అయినను తన తండ్రి సుప్రభాతా రావు, వార్డు ప్రజల దీవెనలు ఎప్పటికీ తనకు ఉంటాయని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని ,పెద్దలు చెప్పినట్టుగా అన్నములో రాయి తీయలేనివాళ్ళు వాగులోకివెళ్లి రాళ్లు ఎరు తామని చెప్పినట్టు ఉన్నదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి... మళ్లీ గెలిపిస్తే ఉద్ధరిస్తామని నోటికొచ్చిన అబద్దాలు చెబుతూ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు .గౌరవ పెద్దలు ఓటర్ మహాశయులు కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మీ చౌదరి చరిత బిఆర్ఎస్ పార్టీ 5 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ప్రచారం నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ,





# సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్

- ఓడిన ఆరేళ్ళుగా వీడని సేవాగుణం
- 9వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థి బసన్నపల్లి మల్లేశం

## తన భార్య వార్డ సభ్యురాలుగా, ఎన్నో అభివృద్ధి పనులు



(డి.జి. శ్రీనివాస శర్మ)

**రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** అందరూ ఏదో చేస్తానని చెప్పి ఓట్లు అడుగుతారు.. కానీ తాను గతంలో తన వార్డులో చేసిన అభివృద్ధి పనులు, సేవలను చూపిస్తూ ఓట్లు అడుగుతున్న ఒకే ఒక్కడు... రామాయంపేట 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి బసన్నపల్లి మల్లేశం. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వార్డులోని ప్రతి ఇంటినీ సందర్శిస్తూ, గతంలో తాను చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ, తను చేసిన సేవలను గుర్తుచేస్తూ ప్రజల మద్దతు కోరుతున్నారు.

### సొంత నిధులతో తాగునీటి సౌకర్యం

వార్డు ప్రజల చిరకాల దాహార్తిని తీర్చేందుకు మల్లేశం తన సొంత నిధులతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్ ద్వారా బస్తీ ప్రజలందరికీ ఉచితంగా తాగునీరు అందుతోంది. ఇది కేవలం ఎన్నికల కోసం చేసిన ఏర్పాటు కాదని, జీవితకాలం బస్తీ ప్రజలకు ఈ ప్లాంట్ ద్వారా ఉచిత తాగునీరు అందుతుందని ఆయన స్పష్టం చేశారు.

### గతంలో జరిగిన అభివృద్ధి పనులు:

గతంలో తన భార్య బసన్నపల్లి జ్యోతి వార్డు సభ్యురాలిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేస్తున్నారు. దుర్గమ్మ బస్తీకి ప్రత్యేకంగా మంచినీటి ట్యాంక్ ఏర్పాటు చేయించి నీటి సమస్యకు శాశ్వతంగా విముక్తి కల్పించానని, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించడంతోపాటు, సుమారు 30 నుండి 40 విద్యుత్ స్తంభాలు వేయించి, పెద్ద ఎత్తున స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా చీకటి సమస్యను పరిష్కరించానని ప్రజలకు వివరిస్తున్నారు. తన వార్డులో ఎన్నో సీసీ రోడ్లు, వార్డులో నిర్మించిన మురికి కాలువలు, సీసీ రోడ్లను చూపిస్తూ ఓట్లు అడుగుతున్నారు.

### ఓడినా వీడని సేవా గుణం

గత ఎన్నికల్లో కౌన్సిలర్‌గా పోటీ చేసి తృటిలో ఓడిపోయినప్పటికీ, మల్లేశం ప్రజలకు దూరం కాలేదు. గత ఐదేళ్లుగా ప్రజల మధ్యే ఉండి, ఎవరికి ఏ కష్టం వచ్చినా ఐదు నిమిషాల్లో వారి ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని స్థానికులు కొనియాడుతున్నారు. ఏ సమస్య ఉన్న ముందుగా గుర్తొచ్చేది మల్లేషమే అంటున్నారు వార్డు ప్రజలు.



### గెలిపిస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తా

నన్ను తొమ్మిదవ వార్డ్ కౌన్సిలర్ గా గెలిపిస్తే వార్డులోని ప్రధాన సమస్యలైన మురికి కాలువలు, సీసీ రోడ్ల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తా. ప్రతి గల్లీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి, 9వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతా. ఎవరికి ఏ సమస్య వచ్చిన ఐదు నిమిషాల్లో ముందుండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా. బిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలి .

**బసన్నపల్లి మల్లేశం, 9వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి**







# రామాయంపేట 12వ వార్డులో బీఆర్‌ఎస్ జోరు

## ప్రజల మనసులు గెలుచుకుంటున్న పుట్టి విజయలక్ష్మి యాదగిరి

**రామాయంపేట, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్) :** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో టీఆర్‌ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పుట్టి విజయలక్ష్మి యాదగిరి ప్రజల మధ్యకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇంటింటి ప్రచారం, ప్రత్యక్ష సంభాషణలతో ప్రజల మనసులను గెలుచుకుంటూ ఆమె సాగిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రతి చోటా మంచి స్పందన లభిస్తోంది. ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వాటికి సాధ్యమైన పరిష్కారాలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు రావడమే పుట్టి విజయలక్ష్మి ప్రత్యేకతగా మారింది. ప్రచారంలో భాగంగా ఒక్కో ఇంటికి ఒక్కో నిమిషం కేటాయిస్తూ, ప్రజల సాధకబాధకాలను శ్రద్ధగా వింటున్నారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుధ్యం, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను గమనించి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రతిరోజూ విరామం లేకుండా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు చేరువవుతున్న పుట్టి విజయలక్ష్మి యాదగిరి సరళమైన మాటతీరు, సేవ చేయాలనే నిబద్ధత ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. అధికారమే లక్ష్యంగా కాకుండా... ప్రజల కోసం పని చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆమె నడక అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటోంది.




యువత, మహిళలు, వృద్ధులు ఆమెకు మద్దతుగా నిలుస్తూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థిగా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ స్పందించడం వార్డులో విశేష ఆదరణకు కారణమవుతోందని స్థానికులు చెబుతున్నారు. టీఆర్‌ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో 12వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని పుట్టి విజయలక్ష్మి యాదగిరి భరోసా ఇస్తున్నారు. "ప్రజల ఆశీస్సులే నా బలం... మీ నమ్మకమే నాకు శక్తి" అంటూ ఆమె చేస్తున్న పిలుపు ఓటర్లను ఆకట్టుకుంటోంది.

### ఈసారి 12వ వార్డులో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా

సేవాభావం
ప్రజలతో అనుబంధం
అభివృద్ధిపై నమ్మకం

అనే అంశాలపై సాగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. టీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్టి విజయలక్ష్మి యాదగిరి గెలుపు సునాయాసమేనని, ఆమె విజయంతో వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.







# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం



- **11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలి**
- **జిల్లా ప్రణాళిక మండలి మాజీ సభ్యులు నగేష్ కుమార్ షెట్కార్**

**నారాయణ్ ఖేడ్ ఫిబ్రవరి 07(సిరిన్యూస్)** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా నారాయణ ఖేడ్ పట్టణంలోని 11 వ వార్డు మార్వాడి గల్లి. గొల్ల గల్లి. వడ్ల గల్లిలో శనివారం నగేష్ కుమార్ షెట్కార్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలో 15 వార్డులలో కాంగ్రెస్ అభ్యర్థులకు భారీ మెజార్టీతో ప్రజలు ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు.

నారాయణఖేడ్ మున్సిపల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తుందని ఆయన అన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ఆశీర్వాదంతో మాడల్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దామని ఆయన అన్నారు. నారాయణఖేడ్ రింగ్ రోడ్డు వల్ల ట్రాఫిక్ సమస్య లేకుండా పోతుందని ఆయన అన్నారు.

ఈ ఎన్నికల ప్రచారంలో జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యులు రషీద్. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భోజిరెడ్డి. తాయర్. పండరి రెడ్డి. దిల్దార్ ఖాన్.జైపాల్ రెడ్డి మనోహర్. మేఘా రామ్. సాయి చరణ్. దిగ్వాల్ సాయి. బీరుగొండ. కన్నయ్య లాల్. పెద్ద ఎత్తున మహిళలు ఇందిరమ్మ చీరలు ధరించి ప్రచారం నిర్వహించారు.










# రామాయంపేట పట్టణంలోని 5వ వార్డులో

# బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ





- సిద్దిపేట క్రాస్ రోడ్ వద్ద కార్నర్ సభ సక్సెస్
- ఆకట్టుకున్న ప్రముఖ హైకోర్టు న్యాయవాది మౌనిక సుంకర ప్రసంగం
- జోరుగా ప్రచారం ..
- ప్రతిరోజు విరామం లేకుండా.. ర్యాలీలు, సమావేశాలు
- పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా గెలుపు తథ్యం

రామాయంపేట, ఫిబ్రవరి 7(సిరి న్యూస్) విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షుడు, సేవా గుణం కలిగిన వ్యక్తి పబ్బ సత్య నారాయణ గుప్తా సతీమణి పబ్బ చంద్రకళ రోజు రోజుకు ప్రచారం ముమ్మరంగా సాగిస్తుంది. శనివారం నాడు ఆమె పట్టణంలో భారీగా బైక్ ర్యాలీ నిర్వహించింది. సాయంత్రం సిద్దిపేట క్రాస్ రోడ్ వద్ద కార్నర్ మీటింగ్ పెద్ద ఎత్తున జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది మౌనిక సుంకర హాజరై ప్రసంగించారు. ఆమె ప్రసంగం ప్రజలను ఆలోచింపజేసింది..

### 5వ వార్డులో

మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ.. చేస్తున్న ఆమెకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. ఆమెకు నీరాజనాలు.. పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న అన్ని వర్గాల ప్రజలు.. మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్టీ ఇంచార్జ్ రాగి రాములు, శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రామాయంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ విధానమని . ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.





# రామాయంపేట మున్సిపల్ పదవ వార్డు ఉన్న సమస్యలు పరిష్కరిస్తా



- ఆడపడుచు గా మాట్లాడుతున్న... అవకాశం ఇవ్వండి..
- పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా

**రామాయంపేట, ఫిబ్రవరి 7 ( సిరి న్యూస్)** కాలనీలో పేరుకుపోయిన సమస్యలను అన్నింటిని పరిష్కరిస్తా.. అధికారంలో మనమే ఉన్నాం.. ఎన్నికలయ్యాక అభివృద్ధిపై దృష్టి సారీస్తాం ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, గతంలో చాలామందికి ఇచ్చారు, ఈసారి మీ బలంతో ముందుకు వస్తున్నా.. అంటూ మున్సిపల్ పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనీశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా తెలిపారు రామాయంపేట మున్సిపల్ పదవ వార్డులో ఈసారి ఎన్నికలు సాధారణమైనవి కావు. ఇది కేవలం ఓటు వేయడమేగాదు. మార్పును ఎంచుకోవడం. నమ్మకాన్ని నిలబెట్టడం. ఒక ఆడబిడ్డకు బలం ఇవ్వడం. ఆ మార్పుకు ప్రతీకగా నిలుస్తున్నారు — ఎని శెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా. ఆడబిడ్డ మాట.. “పదవి కోసం కాదు... ప్రజల కోసం” అన్న భావంతో ముందుకు సాగుతున్న శ్రీవాణి, పదవ వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. మహిళల బాధలు, వృద్ధుల వేదనలు, యువత ఆశలు — ఏది విన్నా స్పందన ఉంది...ఏ సమస్యైనా పరిష్కార దిశ ఉంది. “ఆడబిడ్డను నమ్మి ఓట్లు వేయండి.. మీ బాధలు మావి... మీ వార్డును అభివృద్ధి చేస్తా” అన్న ఆమె మాటలు ఈరోజు మహిళల నోళ్లలో నినాదంగా మారుతున్నాయి. అధికారం కాదు... సేవే ఆమె బలం “ప్రజల సమస్యలు నా సమస్యలే. ఎల్లవేళలా మీతోనే ఉంటా” అని చెప్పడమే కాదు.. ఆచరణలో చూపిస్తున్న నాయకురాలు శ్రీవాణి. మహిళలకు భరోసా... వార్డుకు దిశ ఆడబిడ్డగా వచ్చిన ఈ నాయకురాలిలో మహిళలు తమ భద్రతను చూస్తున్నారు, తమ స్వరానికి విలువను చూస్తున్నారు, తమ పిల్లల భవిష్యత్తుకు ఆశను చూస్తున్నారు. అందుకే — మీ ఒక్క ఓటుతో ఒక ఆడబిడ్డకు బలం ఇవ్వండి.. మీ వార్డుకు భవిష్యత్తు ఇవ్వండి. మార్పు కావాలంటే... నమ్మకం కావాలంటే.... శ్రీవాణి అశోక్ గుప్తాను ఘనంగా గెలిపించండి. తప్పుడు మాటలు విని మోసపోకండి. వేరే ఇతర పార్టీలకు ఓట్లు వేస్తే దండగే.











# ఆధిపత్యం కావాలా అభివృద్ధి కావాలా

- 200 ఉన్న ఇంటి పన్నును 1000 చేసి పేదోడి నడ్డి విరిచారు
- ఆసుపత్రి ఉంది కానీ డాక్టర్లు లేరు తూప్రాన్ రోగులను గాలికి వదిలేశారు
- నాడు నీళ్ల కోసం బిందెల యుద్ధం నేడు ఇంటింటికి నల్లా ఇచ్చిన కేసీఆర్
- పువ్వు గుర్తుకు ఓటేసినా మోరీలో పారేసినా ఒక్కటే
- రేవంత్ రెడ్డి బూతుల ముఖ్యమంత్రి అతను ఒక బూతు పిత
- తూప్రాన్ ప్రజలు ఆలోచించాలి మాజీ మంత్రి హరీష్ రావు

**పదేళ్లలో తూప్రాన్ రూపురేఖలు మార్చింది కేసీఆర్ నేడు గుంతల రోడ్లకు డాంబర్ వేసే దిక్కులేదు**







**తూప్రాన్, ఫిబ్రవరి 07 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా అల్లాపూర్ చౌరస్తా నుండి తూప్రాన్ బస్టాండ్ వరకు మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు గారు భారీ రోడ్ షో పాల్గొన్నారు అనంతరం ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో ఆయన మాట్లాడుతూ తూప్రాన్ అభివృద్ధిని గుర్తు చేస్తూ ప్రస్తుత కాంగ్రెస్ పాలనను ఎండగట్టారు హరీష్ రావు కామెంట్స్ ఒకప్పుడు తూప్రాన్‌లో మంచినీళ్లు కావాలంటే మూడు రోజులకోసారి వచ్చేవి. గీతారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బిందెలతో అడ్డం పడి నిరసన తెలిపేవాళ్లు. కానీ కేసీఆర్ గారు వచ్చాక ప్రతి ఇంటికి నల్లా పెట్టి ఆడబిడ్డల నీళ్ల కష్టాలు తీర్చారు తూప్రాన్‌ను మున్సిపాలిటీ చేసింది ఆర్ డి ఓ ఆఫీస్ తెచ్చింది ఫోర్ లైన్ రోడ్డు వేసి హైవేలా మార్చింది కారు గుర్తు కాదా కేసీఆర్ రాకముందు తూప్రాన్‌కు పిల్లనియ్యాలంటే నీళ్లు మోపిస్తారని భయపడేవాళ్లు ఇప్పుడు తూప్రాన్‌కే పిల్లనియ్యాలన్నట్టు పరిస్థితి మారింది పది లక్షలు లేని భూమిని కోటి రూపాయలు చేసింది కేసీఆర్ కానీ రేవంత్ రెడ్డి వచ్చాక భూముల ధరలు పాతాళానికి బంగారం ధరలు ఆకాశానికి చేరాయి తూప్రాన్‌లో కాంగ్రెస్ నాయకుల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది నర్సారెడ్డి మైనంపల్లి మధ్య ఆధిపత్యం కోసం ప్రజలను బలి చేస్తున్నారు మీకు ఆధిపత్య రాజకీయాలు కావాలా లేక అభివృద్ధి కావాలా ఆలోచించండి రెండేళ్ల నుంచి తూప్రాన్ అభివృద్ధిని అడ్డుకున్నారు రోడ్లకు గుంతలు పడితే డాంబర్ వేసే దిక్కు కూడా ఈ ప్రభుత్వానికి లేదు 50 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు లేక మెదక్ గజ్వేల్ కు పంపుతున్నారు. మహిళలకు రూ. 2500 ఇస్తానని చెప్పి రేవంత్ రెడ్డి మోసం చేశాడు ఈ 26 నెలల్లో ఒక్కో అక్కకు చెల్లెకు రూ 65,000 బాకీ పడ్డాడు తులం బంగారం ఇస్తానని చెప్పి కల్యాణ లక్ష్మి చెక్కులను కూడా ఆపుతున్నాడు అవ్వతాతలకు బీడీ కార్మికులకు చేనేత గీత కార్మికులకు డయాలసిస్ పేషెంట్లకు రూ. 2000 పెన్షన్ ఇచ్చి కడుపులో పెట్టుకుంది కేసీఆర్ రేవంత్ రెడ్డి రూ 4000 ఇస్తానని చెప్పి ఇవ్వలేదు కేసీఆర్ ఉన్నప్పుడు పంట పంటకు రైతుబంధు పడేది. కరోనా కష్టకాలంలో కూడా ఆపలేదు రేవంత్ రెడ్డి రెండు రైతుబంధులు ఎగ్గొట్టాడు. బతుకమ్మ చీరలు బంద్ కేసీఆర్ కిట్ బంద్ గొర్రెల పంపిణీ బంద్ చేప పిల్లలు బంద్ దళిత బంధు బంద్ అన్నీ బంద్ పెట్టి ప్రజలను గోస పెడుతున్నాడు సద్ది తిన్న రేవు తలవాలి మనకు అన్నం పెట్టిన కేసీఆర్ ను మర్చిపోవద్దు బీజేపీ వాళ్లు ఓట్ల కోసం గిర్ర గిర్ర తిరుగుతున్నారు వాళ్లు తూప్రాన్‌కు ఏమైనా చేశారా ఒక్క హాస్పిటల్ కట్టించారా కల్యాణ లక్ష్మి ఇచ్చారా రూ 15 లక్షలు వేస్తామని 12 ఏళ్లుగా మోసం చేస్తున్నారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు ఇవ్వలేదు పువ్వు గుర్తుకు ఓటేసినా ఓటును మోరీలో పారేసినా ఒక్కటే అది దండుగ అసెంబ్లీలో ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే రేవంత్ రెడ్డికి కళ్ళు నెత్తికెక్కి మాట్లాడుతున్నాడు. పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే లాగుల తొండలు తీస్తా అంటాడు హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు తులం బంగారం ఏది అంటే గుడ్లు పీకి గోటీలు ఆడుతా అంటాడు ఇది ఒక ముఖ్యమంత్రి మాట్లాడే భాషేనా ఇలాంటి బూతుల ముఖ్యమంత్రికి ఈ ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలి ఐదేళ్ల కోసం కౌన్సిలర్లను గెలిపించండి రెండేళ్ల తర్వాత వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే తూప్రాన్ అభివృద్ధి బాధ్యత నాది ఏ పని ఉన్నా నేను చేసి పెడతా మాజీ మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి మంగళారతులతో ఘనంగా స్వాగతించారు 1వ వార్డు లొ ఘన సన్మానం చేశారు హరీష్ అన్న నాయకత్వం వర్ధిల్లాలని బిఆర్ఎస్ పార్టీ జిందాబాద్ అంటూ భారీ నినాదాలు చేశారు




# అందుబాటులో ఉంటా.. ఆశీర్వదించండి

- వార్డు సమస్యల పై కౌన్సిల్ లో గళం విప్పుతా
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలి
- కారు గుర్తుకు ఓటేసి గెలిపించండి
- 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇంతీయాజ్ అలీ

**మెదక్, ఫిబ్రవరి 07 (సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే బిఆర్ఎస్ అభ్యర్థి ని ఆశీర్వదించి గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ అన్నారు.శనివారం మెదక్ పట్టణంలోని 12వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అనీస్ ఫాతిమా ఇంతీయాజ్ అలీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్ తో కలిసి పాల్గొని మాట్లాడారు.మెదక్ పట్టణంలోని రషీద్ కాలనీ, పిల్లికోటల్ వీధుల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరుతూ ఇంటింటికి వెళ్లి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందన్నారు. 420 హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బుది చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో బీఆర్ఎస్ చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. అందరికీ అందుబాటులో ఉండే తనకు ఒక్క అవకాశం కల్పించి కౌన్సిలర్ గా గెలిస్తే వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వార్డు ఇంచార్జీ ఎనికేపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్, బిఆర్ఎస్ నాయకులు చంద్రం బాబాగౌడ్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.












# అటవీ ప్రాంతంలో.. మేడాలమ్మ తల్లి ఆలయం

- **ఆదివారం అమ్మవారి కళ్యాణోత్సవం, ఊరేగింపు**
- **అన్నదాన కార్యక్రమం**

(గుమ్మడిదల, సిరి న్యూస్) ఆదివారం ఇక్కడ సందడే సందడి... దట్టమైన అటవీ ప్రాంతం.. కోయిల రాగాలు.. నెమలి పించం నృత్యాలు... అందరికీ అల్లాదమనిపించే పచ్చని చెట్లు విధంగా చుట్టుపక్కల జన సంచారం లేని అటవీ ప్రాంతంలో మేడాలమ్మ తల్లి కొలువుదీరింది. దీంతో ఇక్కడే అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టినారు.

గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి అటవీ ప్రాంతంలో భక్తుల కోరిన కోరికలు తీర్చే తల్లి మేడాలమ్మ ఆలయానికి రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతుంది. ప్రతి దినం, ఆదివారం వచ్చిందంటే చాలు చుట్టుపక్కల గ్రామాల ప్రజలే కాకుండా రాష్ట్ర రాజధాని నలుమూలల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వస్తున్నారు. ఆలయం చుట్టూ దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో పచ్చని చెట్ల మధ్య ఉన్నంతసేపు మనసులోని బాధలు మరిచిపోయి ఆనందంగా వ్యవహరిస్తున్నారు. ఆలయానికి వచ్చిన పిల్లలు ఆడుకునేందుకు పలు రకాల ఆట వస్తువులను ఏర్పాటు చేయడం జరిగింది.

### దినదినాభివృద్ధి చెందుతున్న ఆలయం

శ్రీ మేడాలమ్మ ఆలయం రోజురోజుకు అభివృద్ధి చెందుతుంది. గతంలో ఇక్కడ చిన్న పుట్ట వలె ఉన్న అమ్మవారిని మేడాలమ్మ తల్లిగా కొలిచే వారిని కోరిన కోరికలను తీర్చే తల్లిగా ఇక్కడి గ్రామస్తులు గర్భగుడిని కట్టించారు. దీంతో నల్లవల్లి గ్రామానికి చెందిన వ్యాపారవేత సంజీవరెడ్డి ముందుకు వచ్చి ఆలయ నిర్మాణం చేపట్టారు. అప్పటినుండి భక్తుల తాకిడి రోజు రోజుకు పెరుగుతుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు వంటలు వండుకోవడానికి దాతలు ముందుకు వచ్చి రేకుల షెడ్లు ఏర్పాటు చేశారు. మంచినీటి సమస్య లేకుండా బోరు వేయించారు. నర్సాపూర్ హైదరాబాద్ ప్రధాన రహదారి ప్రక్కన ఆలయ స్వాగత తోరణాన్ని నిర్మించారు

### ఆలయానికి ఎలా రావాలంటే

సమీపంలో ఉంటుంది. నర్సాపూర్ నుండి వచ్చే వారు నల్లవల్లి బస్టాండ్ కిలోమీటర్ దూరంలోనే ఆలయ స్వాగత తోరణం రోడ్డు పక్కన ఉంటుంది. అదేవిధంగా రాష్ట్ర రాజధాని నుండి వచ్చేవారు గుమ్మడిదల గ్రామం దాటిన తర్వాత నల్లవల్లి బస్టాండ్ వస్తుంది దాని కిలోమీటర్ దూరం వెళ్లిన వెంటనే ప్రధాన రహదారికి కుడివైపున కమాన్ వస్తుంది .

### నేడుఅమ్మవారి వార్షికోత్సవం

8 వ తేదీ (ఆదివారం) మేడాలమ్మ తల్లి 21 వ వార్షికోత్సవంను నిర్వహిస్తున్నారు. ఉదయం నుండే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ వార్షికోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కృపా పాత్రులు కావాలని నిర్వాహకులు కోరుతున్నారు.



శ్రీ మేడాలమ్మ తల్లి ఆలయం నల్లవల్లి బస్టాండ్

## గ్రామాభివృద్ధికి సర్పంచ్ కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలి



**రాయికోడ్, ఫిబ్రవరి 07(సిరిన్యూస్) :** గ్రామాభివృద్ధి కోసం గ్రామ సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శి లు సమన్వయం తో పనిచేయాలని రాయికోడ్ మండల ఎంపిడిఓ ఎం.ఎం. షరీఫ్ అన్నారు. మండల కేంద్రమైన రాయికోడ్ ఎంపిపి సమావేశ మందిరం లో శనివారం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శి లకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ షరీఫ్ మాట్లాడుతూ తమ గ్రామంలో పరదర్శకమైన పాలన, సంక్షేమ పథకాల అమలు విజయవంతం చేయడానికి సర్పంచ్, కార్యదర్శి లు కృషి చేయాలన్నారు. గ్రామ సర్పంచ్ ప్రజాప్రతినిధిగా, చైర్మన్ గా, పంచాయతీకార్యదర్శి ప్రభుత్వ పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ గ్రామ సభల నిర్వహణ, నిధులు వినియోగం, ప్రజా సమస్యల పరిష్కారంలో కలిసి పని చేయాలని సూచించారు. అంతకు ముందు వివిధ గ్రామాల సర్పంచ్ లు పరిచయ కార్యక్రమం చేపట్టారు. అనంతరం పలువురు మొదటి విడుత శిక్షణ పొందిన సర్పంచ్ లు, వాటి అంశాలను సమావేశంలో లో తెలియజేశారు. నూతన సర్పంచ్ లుగా ఎన్నికైనా సందర్భంగా వారికి అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమం లో ఎంపిఓ అంజలి దేవి, పంచాయతీ రాజ్ ఏఈ దేవయ్య, ఏరిగేషన్ అధికారులు, సర్పంచ్ లు, రాధా తుకారాం, షబానా నాజ్ మహబూబ్ పటేల్, కాశీ బస్వరాజ్ పాటిల్, లక్ష్మణ్ రావు పాటిల్, చరణ్, నవీన్, రాజు, శ్రావణి నిరంజన్, తులసి హన్మంతు, మొగులయ్య, లక్ష్మమ్మ, గురుదస్, ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, కార్యదర్శి లు పాల్గొన్నారు.

## ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు

- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- భారతి నగర్ లో 81 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రామచంద్రాపురం (సిరి న్యూస్ 07) :** భారతి నగర్ డివిజన్ పరిధిలోని ప్రతి వార్డులో ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు . భారతి నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో 81 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శనివారం భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సీసీ రోడ్లు, యుజిడీల సామర్థ్యం పెంచుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పరమేష్ యాదవ్, ఐలేష్ యాదవ్, అధికారులు పాల్గొన్నారు.

## సింగీతంలో నేడు కుస్తీ పోటీలు



**రాయికోడ్, ఫిబ్రవరి 07(సిరిన్యూస్) :** రాయికోడ్ మండలంలోని సింగీతం గ్రామంలో గత ఐదు రోజుల నుండి హజరత్ సుల్తానే అహిమాద్ షా తుర్కి రహమాత్ తులలే ఉర్సే శరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయని స్థానిక సర్పంచ్ కుస్నూర్ శ్రావణి నిరంజన్ తెలిపారు. ఉత్సవల్లో భాగంగా నేడు ఆదివారం మధ్యాహ్నం కుస్తీ పోటీలు ఉంటాయని, కుస్తీ విజేతలకు కొబ్బరికాయ లు మొదలుకొని, నగదు బహుమతి లు ఉంటాయన్నారు. చివరి కుస్తీ విజేతకు 5 తులాల వెండి కడియాన్ని అందజేస్తామన్నారు. ఈ కుస్తీ పోటీలలో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుండి మల్లాయోధులు పాల్గొంటారని సర్పంచ్ శ్రావణి నిరంజన్ అన్నారు. వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు హాజరై ఉత్సవాలను విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

## ఎన్నికల విధులు నిర్వహిస్తున్న
# ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

- ఆర్డీఓ జయ చంద్రా రెడ్డి ఏర్పాట్లు



**తూప్రాన్ ఫిబ్రవరి 07 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ కార్యాలయం లో శనివారం రోజు నిర్వహించబడిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ను సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో ఓటు హక్కు కలిగి ఉన్న ఉద్యోగులకు ఎన్నికల విధులు కేటాయించబడిన సందర్భంలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించబడినట్లు ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి తెలిపారు.. ఎన్నికల విధులు నిర్వహిస్తున్న అర్హులైన ఉద్యోగులు తూప్రాన్ మున్సిపల్ కార్యాలయానికి స్వయంగా హాజరై, తమకు ఎన్నికల విధులు కేటాయించబడినట్లు ఉన్న ధృవీకరణ పత్రం ఓటర్ ఐడీ కార్డు సమర్పించి పోస్టల్ బ్యాలెట్ కోసం అవసరమైన దరఖాస్తు ఫారమ్‌ను పూరించి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని పొంద వచ్చని తెలిపారు.. ఈ పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ రేపు అనగా ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు విధుల కారణంగా పోలింగ్ కేంద్రానికి ప్రత్యక్షంగా హాజరుకాలేని ఉద్యోగులు ఈ సదుపాయాన్ని వినియోగించుకుని తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవాలని ఆర్ డి ఓ తెలిపారు.. డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కౌంటింగ్ సెంటర్ గా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామ పరిధిలోని నోబల్ ఫార్మాసి కాలేజీ లో 10-02-2026 మంగళవారం రోజు న పోలింగ్ సిబ్బందికి మెటీరియల్ పంపిణీ జరుగుతుంది.. 11-02-2026 బుధవారం రోజున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించబడుతుంది ఆ రోజున స్థానికంగా సెలవు ప్రకటించబడినందున అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 13-02-2026 శుక్రవారం రోజున ఉదయం 8 గంటల నుండి కౌంటింగ్ ఫలితాల ప్రకటన జరుగుతుందని అలాగే కౌంటింగ్ సెంటర్ చుట్టూ 200 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని ఆర్ డి ఓ జయ చంద్రా రెడ్డి తెలిపారు కార్యక్రమంలో తూప్రాన్ తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు..

# ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం

- ఇందిరమ్మ రాజ్యంతోనే అభివృద్ధి సాధ్యం
- మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిధి:ఫిబ్రవరి07(సిరి న్యూస్) :** ఇందిరమ్మ రాజ్యంలోనే పల్లెలు పట్టణాలు బాగుచేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనం పల్లి రోహిత్ రావు అన్నారు. శనివారం మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మెదక్ పట్టణంలోని 5,7,8,9,10,27 వార్డుల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత కాంగ్రెస్ హయాంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలు మర్చిపోలేదన్నారు. మెదక్ పట్టణం అభివృద్ధి చెందాలంటే అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మెదక్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.పదేళ్ల బిఆర్ఎస్ పాలన లో దోచుకోవడం.. దాచుకోవడం తప్ప మెదక్ ప్రజలకు చేసిందేమి లేదన్నారు. మాయ మాటలు చెప్పి మళ్ళీ ఓట్లు రాబట్టెందుకు బిఆర్ఎస్ ప్రయత్నిస్తుందన్నారు. వారి ఆటలు ఇక సాగవన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తోడుపు నూరి చంద్రపాల్, చల్ల నరేందర్ లు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మందుగుల గంగాధర్ మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు ఖలేక్, సుభాష్ చంద్రబోస్, నోముల శ్రీకాంత్, శంకర్ పాల్గొన్నారు.



# ట్రైన్ కిందపడి యువకుడి ఆత్మహత్య



**తూప్రాన్ ఫిబ్రవరి 07 సిరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో బ్రాహ్మణపల్లికి చెందిన శివ రమేష్ అనే యువకుడు శనివారం రోజు రాత్రి 7 గంటల సమయంలో గుర్తు తెలియని ట్రైన్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గత 4 సంవత్సరాల నుండి అందరికీ దూరంగా ఉంటూ అతని భార్య కూడా అతని వద్ద ఉండకపోవడం ఎవరు లేకుండా ఒంటరిగా జీవిస్తూ ఉండేవాడని ఈరోజు ఇలా జరిగిందని స్థానికులు తెలిపారు.

# పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకం

- బాధిత కుటుంబాలకు ఆపన్న హస్తం



**వెల్దుర్తి,ఫిబ్రవరి 07,( సిరి న్యూస్):** మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గల పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఇన్సూరెన్స్ పథకం బాధిత కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని వెల్దుర్తి గ్రామ సర్పంచ్ ఆదర్శ్, ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, అలాగే వెల్దుర్తి బ్రాంచ్ పోస్టుమాస్టర్ మజర్ అన్నారు. వెల్దుర్తి మండల కేంద్రం లో బెస్త కులం కి చెందిన పంపరి పెద్ద స్వామి కుమారుడు పంపరి సత్యనారాయణ, గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోవడంతో వారి కుటుంబానికి పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకం ద్వారా 15 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆదర్శ్,ఉపసర్పంచ్ శ్రావణ్,6వార్డ్ మెంబెర్ పవన్ రాజ్, పోస్ట్ ఆఫీస్ అధికారులు చేతుల మీదుగా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ పథకం ప్రతి ఒకరు నమోదు చేసుకోవాలని, ఎప్పుడైనా ప్రమాదం జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆదర్శ్,ఉప సర్పంచ్ శ్రావణ్ వార్డ్ మెంబర్ పంపరి పవన్ రాజ్,గ్రామ వార్డ్ మెంబర్లు పోస్ట్ ఆఫీస్ అధికారులు , తదితరులు పాల్గొన్నారు..

# రైతులకు భూభారతి రిజర్వ్ అవగాహన

- భూముల సర్వేకు రైతులు సహకరించాలి
- జిల్లా ఎడి, తూప్రాన్ ఆర్డీఓ




**మనోహరాబాద్, ఫిబ్రవరి 7. సిరి న్యూస్:** భూభారతి రిజర్వ్ కార్యక్రమంపై జిల్లా ఎడి కిషన్, తూప్రాన్ ఆర్డీఓ జయచంద్ర రెడ్డిలు రైతులకు అవగాహన కల్పించారు. మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు రైతులతో సమావేశం అయ్యారు. ప్రతి రైతుకు సంబంధించిన భూములను సర్వే చేస్తామని, ఈ సర్వే వల్ల రైతులందరూ సహకరించాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన భూభారతి రిజర్వ్ కార్యక్రమం ఎంతో గొప్పదని వారన్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ మన్నే కళ్యాణ్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటైన భూభారతి ద్వారా రైతుల భూముల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నారన్నారు. సర్వే కోసం వచ్చిన అధికారులకు రైతులు సహకరించి తమ తమ భూముల ను సర్వే చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆంజనేయులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# భారాసతోనే మున్సిపల్ అభివృద్ధి



- కాంగ్రేస్, బీజేపీ చేసింది ఏమి లేదు
- ఎమ్మెల్యే సునితా లక్మారెడ్డి

**నర్సాపూర్, ఫిబ్రవరి 7 (సిరి న్యూస్):** నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల లో భాగంగా శనివారం పట్టణంలో 8 ,9 వార్డులలో టిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది బీఆర్ఎస్ అభ్యర్థుల సత్యం గౌడ్ , బాల్ రెడ్డి తరుపున ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి అని అన్నారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే సునితా లక్మారెడ్డి మాట్లాడుతూ నర్సాపూర్ మున్సిపాలిటీలో బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరిగిందని మిషన్ భగీరథ నీళ్ళు ఆర్టీసీ బస్ డిపో, రూ.12 కోట్లతో వాటర్ ట్యాంకులు, చెరువు పునరుద్ధరణ, వెజ్ ఆండ్ నాన్ వెజ్ మార్కెట్, మున్సిపల్ భవనం, స్మశాన వాటిక, దోబిగాడ్, అర్బన్ పార్క్ అభివృధి సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్, స్మశాన వాటికకు అభివృద్ధి పనులను చేపట్టామని గుర్తు చేశారు. నర్సాపూర్ డివిజన్ ఏర్పాటు చేశామని. సత్యం గౌడ్ ,బాలరెడ్డి మంచి అనుభవం ఉన్న నాయకులు మీ కాలనీ సమస్యలు మాకు తెలుసు వాటిని కచ్చితంగా తీర్చుతాము. డ్రైనేజీ వ్యవస్థ సి సి రోడ్లు వేయుటకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఇద్దరు అభ్యర్థులు అందరి అందుబాటులో ఉంటారు మీకు ఏ కష్టం వచ్చిన నేను ఉన్నాను అన్నారు గడిచిన రెండెండ్ల కాలంలో కాంగ్రేస్ ప్రభుత్వం నర్సాపూర్ మున్సిపాలిటీకి ఏమి చేయలేదు. బీజేపీ మున్సిపల్ అభివృద్ధికి ఎటువంటి కృషి చేయలేదని బీజేపీ ప్రభుత్వం పేద ప్రజలపై పన్నుల రూపంలో అధిక చార్జీలు వేశారు ఈ ఎన్నికల్లో బీజేపీ , కాంగ్రెస్ పార్టీలకు మీ ఓటుతో సరైన బుద్ధి చెప్పాలని భారాస తరుపున నిలబడిన అభ్యర్థులకు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట నాయకులు సంతోష్ రెడి, మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, బీఆర్ఎస్ నాయకులు సుధాకర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ కట్టుబడి ఉంది



**నర్సాపూర్ ఫిబ్రవరి 7( సిరి న్యూస్):** మున్సిపల్ ఎన్నికల లో భాగంగా శనివారం పట్టణంలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చెల్మెటి లక్ష్మి నాగేష్ మద్దతుగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ, “12వ వార్డు అభివృద్ధిని మోడల్ వార్డుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం, మెరుగైన రహదారులు, సమగ్ర డ్రైనేజీ వ్యవస్థ, పరిశుభ్రమైన వాతావరణం కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది” అని తెలిపారు. వార్డులో వీధి దీపాలు ఏర్పాటు యువతకు ఉపాధి అవకాశాలు, మహిళలకు స్వయం ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ పిసిసి అబ్జర్వర్ ధనలక్ష్మి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# అన్నివర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి
- జరనల్ సీటులో ఎరుకల కు అవకాశం ఇవ్వడం అభినందనీయం
- తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గంగాధర్

**మెదక్ ప్రతినిధి:పిబ్రవరి 07(సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే.గంగాధర్, భారతీయ ఎరుకుల కుల వృత్తుల అభివృద్ధి సేవ సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, వనం పుల్లయ్యలు ఆరోపించారు. శనివారం మెదక్ పట్టణంలోని 10వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి వనం లత వెంకటేశ్వర్లు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జరనల్ సీటులో ఎరుకలకు అవకాశం ఇవ్వడం అభినందనీయమన్నారు. కెసిఆర్, హరిష్ రావ్, కేటీఆర్ ల చోరువుతో తెలంగాణ రాష్ట్రంలో ఆయా వార్డుల్లో ఎరుకల కులుస్తులకు బిఆర్ఎస్ పార్టీ అవకాశం కల్పించిందన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఎరుకల కులుస్తులతో పాటు ఎస్సి, ఎస్టీ, బిసి,మైనార్టీలంతా ఐక్యత ను చాటి గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే రెండేళ్లు గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, అందువల్ల కాంగ్రెస్కు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదన్నారు.ఆరు గ్యారెంటీల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మా అక్క చెల్లెళ్లకు రూ.2,500 జీవన భృతి, పెన్షన్ల పెంపు జరగలేదన్నారు.పంటల సాగుకు కేసీఆర్ హయంలో నిరంతరంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేసామని,ప్రస్తుతం 12 గంటలు కూడా సక్రమంగా రావడం లేదని వివరించారు.కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండెల నర్సింలు, ఎరుకల సంఘం నాయకులు కండెల పోచయ్య, వెంకన్న, దుర్గయ్య తదితరులు ఉన్నారు.



## రింగ్ రోడ్డు పై నుండి అదుపుతప్పి

# కింద పడ్డ కారు, ఇద్దరు మృతి



**పటాన్ చెరు, పిబ్రవరి 7, (సిరి న్యూస్) :** పటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధి పోచారం ఔటర్ రింగ్ రోడ్డుపై అతి వేగంగా దూసుకు వచ్చి అదుపు తప్పి పై నుండి సర్వీస్ రోడ్డు మీద పడ్డ వెన్యూ కారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బాచుపల్లి వెళ్తున్నట్లు తెలిసింది. ప్రమాద సమయంలో కారులో ఏడు మంది ప్రయాణికులు ఉన్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బోరంపేట కు చెందిన హరి ప్రసాద్ కుటుంబ సభ్యులు, ఎయిర్ పోర్ట్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఇందులో హరి ప్రసాద్ భార్య మౌనిక (36),నవీన్ (30) అనే ఇద్దరు మృతి చెందారు. ఇదే కారులో ఉన్న హరి ప్రసాద్, శ్రీహర్ష, అమృత, సుశ్రుత ను స్థానిక ధ్రువ ఆస్పత్రికి తరలించిన చికిత్స అందిస్తున్నారు. ఇందులో ఒకటిన్నర సంవత్సరాల బాలుడు అగస్య కు కాలికి చిన్న గాయం అయిందని తెలుస్తోంది. పటాన్ చెరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# స్కీం లు లేవు అన్నీ స్కాం లే

- ఇంద్రేశంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి హరీష్ రావు



**(పటాన్ చెరు, సిరి న్యూస్)**రేవంత్ రెడ్డి రెండున్న రేండ్లలో స్కీంలు తెచ్చింది లేదు గానీ స్కాంలు తెచ్చిండని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శనివారం రాత్రి మండల పరిధి లోని ఇంద్రేశం లో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచార సభ లో ఆయన మాట్లాడారు.స్కీంలు నిల్లు.. స్కాంలు మాత్రం ఫుల్లు అన్న చందంగా రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ లేదు గానీ, స్కాం క్యాలెండర్ మాత్రం విడుదల చేసిండన్నారు. స్కీంలు ఏవీ అంటే డైవర్షన్ స్కాంలు ఏమిటీ అని నిలదీస్తే డైవర్షన్ చేసే విధంగా కొత్త కొత్త అంశాలు తీసుకు వస్తున్నారన్నారు. అయితే అన్ని వేళలా నీ డైవర్షన్ పని చేయదన్నారు. తెలంగాణ ప్రజలే నిన్ను ముఖ్యమంత్రి కుర్చీ నుంచి డైవర్షన్ చేస్తారన్నారు. ఎన్నికల సభల్లో ఎవరైనా ఏం మాట్లాడుతారు? రెండున్నరేళ్లలో ఇవి చేసినం, భవిష్యత్తులో ఇవి చేస్తం అని చెబుతుంటారు. కానీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నడు. మున్సిపల్ ఎన్నికల ప్రచార సభల్లోనూ అదే రోత మురుగు పారిస్తున్నడన్నారు. మిర్యాలగూడ అయినా, నిజామాబాద్ అయినా, ఈరోజు పరిగి అయినా ఏం మాట్లాడుతడు రేవంత్ రెడ్డి కేసీఆర్ ను నిన్ను చీరుతా, పేగులు మెడలో వేసుకుంటా అని రంకెలు వేస్తున్నడన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడుతున్న భాష మంచిదా ?రాజకీయాలు ఇంత హీనంగా ఉంటయి అనుకోరా? అని అన్నారు. ఇయ్యాల పరిగిలో కేసీఆర్ మనోడు కాదు, పరాయోడు అట. పక్క రాష్ట్రం కోసం పని చేస్తడట.. ఇంతకంటే దివాలా కోరుతనం ఉంటదా అని ఆయన ప్రశ్నించారు. ఎవరు మనోడు , ఎవరు మందోడో ప్రజలకు తెలియదా అని ఆయన గుర్తు చేశారు. కేసీఆర్ ఉద్యమం పెట్టిన నాడు రేవంత్ రెడ్డి ఎక్కడున్నారని అన్నారు. కేసీఆర్ జై తెలంగాణ అంటే, రేవంతు జై సమైక్యాంధ్ర అన్నడన్నారు. యావత్ తెలంగాణ ఉద్యమం చేస్తుంటే తెలంగాణ ఉద్యమకారుల మీదకు రేవంత్ రెడ్డి తుపాకీ ఎక్కు పెట్టారన్నారు. సాధించిన తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేసీఆర్ అహోరాత్రులు కృషి చేస్తుంటే మా ప్రభుత్వాన్ని కూల్చేందుకు చంద్రబాబు డబ్బు సంచులు మోసిన చరిత్ర రేవంత్ రెడ్డిదన్నారు. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఎమ్మెల్యేను కొనుగోలు చేస్తూ పట్టపగలు దొరికిన దొంగ రేవంత్ రెడ్డి అని అన్నారు. ఎవరు మనోడో, ఎవరు మందోడో తెలంగాణ ప్రజలకు బాగా తెలుసన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్ర కేసీఆర్ ది, అయితే తెలంగాణ ద్రోహ చరిత్ర రేవంత్ రెడ్డిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో రేవంత్ కు ఉన్న ద్రోహ బుద్ధి ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యాక కూడా అదే ద్రోహ బుద్ధి తో ఉన్నారన్నారు. నల్ల మల్లసాగర్ ప్రాజెక్టు పేరుతో మన గోదావరి నీళ్లను ఏపీ తరలించే కుట్రలకు సహకారం అందిస్తున్నడన్నారు. కృష్ణా జలాలు వినియోగించకుండా ఉద్దేశ్య పూర్వకంగా నీళ్లను కిందకు వదులు తున్నడన్నారు. చంద్రబాబు పంచన చేరి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాస్తున్నడు. దొంగే దొంగ దొంగ అన్నట్లు ఉన్నది రేవంత్ తీరు. ఈరోజు పరిగి లో సిగ్గు లేకుండా రంగారెడ్డికి మేం నీళ్లు ఇవ్వలేదు అని పచ్చి అబద్ధాలు మాట్లా డు తున్నడన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 80 శాతం పనులు పూర్తి చేస్తే మిగతా పని పూర్తి చేయకుండా చోద్యం చూస్తున్న దద్దమ్మ ఈ రేవంత్ రెడ్డన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను రన్నింగ్ ప్రాజెక్టులు గా చేసి పాలమూరు జిల్లాలో పది లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిన దేవుడు కేసీఆర్ అని అన్నారు. కూట్లో రాయి తీయలేనోడు, ఏట్లో రాయి తీస్తడట ప్రతి పక్షాన్ని తిడుతూ కాలం గడపడం తప్ప రేవంత్ రెడ్డి ఇంకేం చేయలేడన్నారు. పాలన గాలికి వదిలి పద్ధతి లేకుండా మాట్లాడు తున్నడన్నారు. రేవంత్ డైవర్షన్ కామెంట్స్ ను, తిట్లను పట్టించుకోవద్దన్నారు. అభివృద్ధి ని చూసి ఓటేయాలని పిలుపు నిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి మున్సిపాలిటీల్లో గులాబీ జెండా ఎగురే వేయాలన్నారు. రేవంత్ రెడ్డి నువ్వు ఎన్ని కేసులు పెట్టినా ఇచ్చిన హామీలు అమలు చేసే దాకా నిన్ను విడిచి పెట్టేది లేదన్నారు. ప్రజా క్షేత్రంలో నీ వెంట పడుతూనే ఉంటమని ఘాటుగా స్పష్టం చేశారు.











# కాంగ్రెస్ మాటలన్నీ నీటి మూటలే



- **కాంగ్రెస్ కు ఓటు వేసి మరోసారి మోసపోవద్దు**
- **ఈ నెల 11న కారు గుర్తుకు ఓటేయండి**
- **మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి**

**మెదక్ ప్రతినిధి:పిబ్రవరి 07(సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓటేసి మరోసారి మోసపోవద్దని మాజీ డిప్యూటీ స్పీకర్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు. మెదక్ పట్టణంలోని 9,12, 24,31,26, 27,28,15,30 వార్డుల్లో శనివారం బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులు అంకం. చంద్రకళ, (ఆర్కే) రామగిరి. శ్రీనివాస్, మ్యాదరి దీపక్ కుమార్, అస్తరిగళ్ల పల్లె రాణి బాలరాజ్,బండి పూజ నరేష్, ఆరేళ్ళగాయత్రి మల్లికార్జున్ గౌడ్, నింగమైల. కిరణ్, సావిత్రి సురేందర్ గౌడ్, జుబేర్ తరుపున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కెసిఆర్ సహకారంతో మెదక్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. పట్టణ ప్రజల చిరకాల కోరిక అయిన మెదక్ జిల్లా కేంద్రం ఏర్పాటు చేసి ప్రజల కల నెరవేసినట్లు చెప్పారు. కలెక్టరేట్,జిల్లా ఎస్పీ కార్యాలయం, రోడ్ల విస్తరణ తోపాటు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.గత ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినట్లు చెప్పారు. మిషన్ భగీరథ పథకం త్రాగు నీటి ఎద్దడి పరిష్కారం, పంటల సాగుకు నిరంతరంగా 24 గంటల విద్యుత్ సరఫరా, రైతు బీమా, రైతు బంధు పథకాలను అమలు చేసినట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ హామీలు నీటి మూటలు అయ్యాయని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.ఆసరా పెన్షన్లు , రైతులకు సంపూర్ణ రుణమాఫీ, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం ఇస్తామన్న హామీలు నెరవేర్చడం లేదని ఆరోపించారు. మెదక్ పట్టణంలో అభివృద్ధి పడక వేసిందని,మెదక్లో ఎక్కడ చూసినా తాను చేసిన అభివృద్ధి పనులు దర్శనమిస్తున్నాయని అన్నారు. రెండేళ్లుగా ఒక అభివృద్ధి పని జరగలేదని చెప్పారు. ఇది మల్కాజిగిరి కాదని,ఇక్కడ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ కోరుకునేది లేదన్నారు.మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ఆశీర్వదించి,అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ప్రజలు మరోసారి నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓటు కోసం వస్తే హామీల అమలుపై నిలదీయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని,మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులకు పట్టం కట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు.





Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.